వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 27-05-2026

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ కమర్షియల్ ప్లాట్లుగా చేసి లక్షలు సొమ్ము

- కమలాపురం లో అర కొట్టికి పైగా ప్రభుత్వ భూములు అమ్మకం
- పట్టించుకొని మండల రెవెన్యూ జిల్లా అధికారులు
- మన్య సీమ పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు తాటి నాగరాజు



3



# ఇది పూడికతీత కాదు..
# గోదావరి గుండె కోత

డి సేల్టింగ్ తో పర్యావరణ విధ్వంసం..
గోదావరి ఒడ్డు కోతలతో పంట భూములకు ముప్పు..
ఆదివాసుల హక్కుల కోసం రోడ్డెక్కిన మహిళలు, రైతులు..

వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. డీ-సిల్టింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ఆదివాసీ మహిళలు, రైతులు, మత్స్యకారులు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన కొనసాగడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మాట్లాడుతూ, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) పర్యావరణ అనుమతులు లేవని దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ పనులను నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో వెంకటాపురం మండలంలో గోదావరిలో డీ-సిల్టింగ్‌కు అనుమతులు ఇవ్వడం కోర్టు ధిక్కరణ కాదా అని ప్రశ్నించారు.

2

మే 26డిడి9 వార్త వెంకటాపురం

## యాభై శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాలు

రైతులు సద్వినియోగం చేసుకోవాలి: వ్యవసాయ శాఖ



2

## రూ.1 కోటి 55 లక్షలతో ఎల్లారెడ్డి పల్లెలో అభివృద్ధి పనులు




4

- మంత్రి సీతక్క సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా
- గ్రామ సర్పంచి భాష బోయిన పోషాలు యాదవ్

# మాదిగ యువత విద్య వైపు అడుగులు వేయాలి...

- **"గో టు విలేజ్"కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..**



**మే 26 డిడి 9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండలం రామకృష్ణాపురంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమ ప్రారంభం

గౌరవ మాదిగల పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు, ములుగు జిల్లా ఇన్చార్జ్ చేతాల రమేష్‌మాదిగ పిలుపుతో మే 25 నుండి జూలై 5 వరకు నిర్వహించనున్న "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంకటాపురం మండలం మరికాల పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు యాసం రమేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మాదిగ పల్లెలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని, డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల ఉద్యమ పోరాట ఫలితంగానే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. మందకృష్ణ మాదిగ పోరాటాలు మాదిగ జాతి ఎన్నటికీ మరిచిపోలేనివని పేర్కొన్నారు. కేవలం ఎస్సీ వర్గీకరణకే కాకుండా చిన్నపిల్లల గుండె ఆపరేషన్లు ఉచితంగా అందించడం, వృద్ధాప్య పెన్షన్లు, ఒంటరి మహిళల పెన్షన్ల సాధనలోకూడా ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయనకు రుణపడి ఉంటారని అన్నారు.

అలాగే ఎస్సీ వర్గీకరణ ఫలితాలను పూర్తిగా పొందాలంటే విద్య ఎంతో ముఖ్యమని, ప్రతి మాదిగ యువతి యువకులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వాజేడువెంకటాపురం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ యాసం మహేష్ మాదిగ, కోగిల మల్లికార్జున్ మాదిగ, చెన్నం తిరుపతి మాదిగ, చెన్నం గౌతం మాదిగ, తిప్పనపల్లి వెంకటేష్ మాదిగ, చెన్నం ఆనంద్ మాదిగ, యాసం బతకయ్య మాదిగ, దున్న రవి మాదిగ పాల్గొన్నారు.



# ఇది పూడికతీత కాదు.. గోదావరి గుండె కోత

- **డి సేల్టింగ్ తో పర్యావరణ విధ్వంసం..**
- **గోదావరి ఒడ్డు కోతలతో పంట భూములకు ముప్పు..**
- **ఆదివాసుల హక్కుల కోసం రోడ్డెక్కిన మహిళలు, రైతులు..**



**మే 26డిడి9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. డీసిల్టింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది ఆదివాసీ మహిళలు, రైతులు, మత్స్యకారులు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దాదాపు రెండు గంటల పాటు ఆందోళన కొనసాగడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది.

ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మాట్లాడుతూ, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) పర్యావరణ అనుమతులు లేవని దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ పనులను నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో వెంకటాపురం మండలంలో గోదావరిలో డీసిల్టింగ్‌కు అనుమతులు ఇవ్వడం కోర్టు ధిక్కరణ కాదా అని ప్రశ్నించారు.

డీసిల్టింగ్ పేరుతో గిరిజన ఇసుక సొసైటీలను నిర్వీర్యం చేసి, గిరిజనేతర కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. "ఇది పూడిక తీత కాదు... గోదావరి గుండె కోత" అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డీసిల్టింగ్ వల్ల గోదావరి సహజ ప్రవాహం మారిపోతుందని, బంకమట్టి పొర దెబ్బతిని సాగుబోర్లు, తాగునీటి బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఒడ్డు కోతలతో పంట భూములు నదిలో కలిసిపోయే పరిస్థితి వస్తుందని, పల్లపు గ్రామాలు వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇసుక తిన్నెలపై తాబేళ్లు, చేపలు, రొయ్యలు గుడ్లు పెడతాయని, భారీ యంత్రాలతో ఇసుక తొలగిస్తే జీవ వైవిధ్యం నాశనం అవుతుందని తెలిపారు. దీంతో వందలాది మత్స్యకార కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని పేర్కొన్నారు.

తుడుందెబ్బ రాష్ట్ర మహిళా నాయకురాలు అట్టం సుభద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. గిరిజన ఇసుక సొసైటీలకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

విషయం తెలుసుకున్న డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ ఆందోళన స్థలానికి చేరుకొని నాయకులతో చర్చించారు. అనంతరం నాయకులు వినతిపత్రం అందజేస్తూ డీసిల్టింగ్‌ను పూర్తిగా రద్దు చేయాలని, పాత బకాయిలు విడుదల చేయాలని, DLSC సమావేశాలు నిర్వహించాలని, 5 హెక్టార్లలోపు రీచ్‌లకు జాయింట్ సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ ప్రాంతం 5వ షెడ్యూల్డ్ ఏరియాలోకి వస్తుందని, PESA చట్టం ప్రకారం గ్రామ సభ అనుమతి లేకుండా సహజ వనరులపై నిర్ణయాలు తీసుకోరాదని, LTR 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ భూములు, వనరులు గిరిజనులకే చెందుతాయని నాయకులు స్పష్టం చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు న్యాయపోరాటం కూడా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముర్రం రాజేష్, కుంజ మహేష్, మొడెం నాగరాజు, పద్మ, ముర్రం లక్ష్మి, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ ఇంద్రపార్క్ వద్ద గిరిజన బంజారాల మహా ధర్నా

- **గిరిజన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని రాంబాల్ నాయక్ విమర్శ**

**జనగామ మే 26(డిడి 9 వార్త ) బ్యూరో**

హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ ధర్నా చౌక్ వద్ద లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో గిరిజన బంజారా హక్కుల సాధన కోసం మహా ధర్నా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన చేవెళ్ల ఎస్టీ-ఎస్సీ డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన 12 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర నలుమూలల నుంచి గిరిజన బంజారా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన బంజారా సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన తండాలు, బంజారా కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయని పక్షంలో రానున్న ఎన్నికల్లో గిరిజనులు తగిన నిర్ణయం తీసుకుంటారని హెచ్చరించారు. గిరిజనుల విశ్వాసాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షులు బెల్లా నాయక్ మాట్లాడుతూ, గిరిజన బంజారా సమాజానికి ఇచ్చిన హామీల అమలుకు తాను ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రులతో చర్చించి హామీలు అమలు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహా ధర్నాలో జనగామ జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ ఇంచార్జ్ కొర్ర రాజేందర్ నాయక్, జిల్లా నాయకులు బిక్షపతి నాయక్, జూమ్ లాల్ నాయక్‌తో పాటు తరిగొప్పుల, నర్మెట్ట, రఘునాథపల్లి మండలాల నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన గిరిజన బంజారా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యాభై శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాలు

**గోవిందరావుపేట, మే 26(డిడి 9వార్త)**

మండల రైతులకు వ్యవసాయ శాఖ శుభవార్త అందించింది. రైతులకు ప్రోత్సాహం కల్పించే దిశగా జీలుగా విత్తనాలను యాభై శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

వ్యవసాయ శాఖ వివరాల ప్రకారం 30 కిలోల జీలుగా విత్తనాల బస్తా మొత్తం ధర ₹4,905 కాగా, ప్రభుత్వం అందిస్తున్న 50 శాతం సబ్సిడీతో రైతులు కేవలం ₹2,452.50 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని వెల్లడించారు.

పసరలోని ఆగ్రోస్ కేంద్రంలో సెంటర్ ఇంచార్జి సేనాపతి ఆధ్వర్యంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాలు పొందదలచిన రైతులు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్‌తో కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్ నుంచి విముక్తి

- **భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ**

**భద్రాచలం, మే 26 ,డిడి9 వార్త**

14 సంవత్సరాలు దాటిన బాలికలు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వలన భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నుంచి విముక్తి పొందవచ్చునని భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం ప్రాజెక్ట్ పరిధిలోని భద్రాచలం సెక్టార్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల సందర్భంగా భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిడిపిఓ జ్యోతితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పని చేయుచున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిన్నారులకు రక్తహీనత కలగకుండా న్యూట్రిషన్ ఫుడ్ సక్రమంగా అందించాలని, గర్భిణీ స్త్రీలకు సమయానుకూలంగా బాలామృతం అందజేసి పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యంగా ఉండేలా గర్భిణీలు పలు జాగ్రత్తలు తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే పోషకాహార ప్రాముఖ్యత గురించి తప్పనిసరిగా గ్రామాలలో తెలియజేయాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఎక్కువ శాతం బాల్య వివాహాలు చేస్తూ ఉంటారని వాటిని నిరోధించడానికి మా ప్రాజెక్టు తరుపున ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన బాలికలు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, అనసూయ మరియు బాల బాలికలు పాల్గొన్నారు.







# విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను చల్లబర్చుతున్న విద్యుత్తు సిబ్బంది

**భద్రాచలం, మే 26 డిడి9 వార్త**

భద్రాచలంలోని 48 డిగ్రీల ఉష్ణోగ్రతతో వేడెక్కుతుండటంతో విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్తు శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎర్త్ పైపులకు మధ్యాహ్నం సమయంలో నీళ్లు పడుతున్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల పర్యవేక్షించేందుకు జోన్ వైజ్‌గా అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమాలను లైన్ ఇన్స్ పెక్టర్ శ్రీను, లైన్‌మెన్ త్రినాధరెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ జగదీష్ పర్యవేక్షిస్తున్నారు.

# మంగపేట ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు ప్రమాదంగా మారిన కాలువ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి

- **గుగ్గిళ్ల సురేష్, మంగపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు**



**మంగపేట మే26డీడీ 9 వార్త**

మంగపేట మండల కేంద్రంలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద చేపడుతున్న సైడ్ డ్రైనేజ్ (కాలువ) నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని మంగపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ డిమాండ్ చేశారు.

నిన్న నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రూ.25 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు ప్రస్తుతం కడుతున్న కాలువ వల్ల వర్షాకాలంలో వరదలు వస్తే భవనం కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, ముఖ్యంగా పి.ఆర్.ఏ.ఈ., స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.

దళిత సంఘాలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు ఉండటంతో 1968, 1970 సంవత్సరాలలో అప్పటి ప్రభుత్వం తహసీల్దార్ ద్వారా సర్వే చేసి 4 గుంటల భూమిని కేటాయించిందని గుర్తు చేశారు. అనంతరం భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో 2022లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

అయితే ఇప్పటికీ కమ్యూనిటీ హాల్‌కు సంబంధించిన పనులు పూర్తికాకపోవడంతో తలుపులు, కిటికీలు, పెయింటింగ్ వంటి పనులు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి మిగిలిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా, ప్రస్తుతం ప్రతిపాదించిన డ్రైనేజ్ మార్గాన్ని ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలం నుంచి కాకుండా రైతు సొసైటీ ముందు నుంచి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు నుంచి మళ్లించాలని దళిత, గిరిజన సంఘాలు కోరుతున్నాయని తెలిపారు.

తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణం మీదుగా జరుగుతున్న కాలువ నిర్మాణాన్ని నిలిపివేసి, ప్రత్యామ్నాయ మార్గంలో సైడ్ డ్రైనేజ్ నిర్మించాలని గుగ్గిళ్ల సురేష్ విజ్ఞప్తి చేశారు.






## పాలకుర్తి మండలంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాలలో

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్ డిమాండ్.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 27:**

పాలకుర్తి మండలంలోని ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యా రాణి గారు, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మేరుగు నరేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండలంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొనుగోలు ప్రక్రియలో అధికారులు, మిల్లర్లు కలిసి రైతులను "బికేటగిరి" పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల ధాన్యానికి తేమ శాతం పేరుతో అనవసర కోతలు విధించడం, అలాగే "తాలు", "తరుగు" పేరుతో అధిక కోతలు పెట్టడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం, ముఖ్యంగా తార్పాలిన్లు అందుబాటులో లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు బీజేపీ మండల అధ్యక్షులు మేరుగు నరేష్ ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులకు అవసరమైన కనీస వసతులు కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రతి కొనుగోలు కేంద్రంలో తార్పాలిన్లు, తాగునీరు, షెడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ఇదే నిర్లక్ష్య వైఖరి కొనసాగితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తిప్పని రాజకుమార్, కంకట శ్రీనివాస్, గోపు రామయ్య, కొలిపాక శంకరయ్య,రావుల చిన్నన్న, వేల్పుగొండ సంపత్, పూసాల శంకరయ్య,జట్పట్ తిరుపతి, కొమురె లక్ష్మణ్, మబ్బు సాయికిరణ్,నందీష్,రాహుల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ కమర్షియల్ ప్లాట్లుగా చేసి లక్షలు సొమ్ము

- **కమలాపురం లో అర కొట్టికి పైగా ప్రభుత్వ భూములు అమ్మకం**
- **పట్టించుకొని మండల రెవెన్యూ జిల్లా అధికారులు**
- **మన్య సీమ పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు తాటి నాగరాజు**



**మంగపేట మే 26డీడీ 9 వార్త**

మంగపేట మండలంలోని జాతీయ రహదారి పక్కన రాజుపేట నుండి కమలాపురం వరకు ఉండవడిన ప్రభుత్వ అసైన్మెంట్ భూములు చెరువులు కుంటలు కబ్జాకు గురవుతున్నగాని ములుగు జిల్లాలో ఉండబడిన ములుగు రెవిన్యూ అధికారులు కానీ జిల్లా కలెక్టర్ గాని స్థానికంగా ఉండబడిన మండల రెవెన్యూ తాసిల్దార్ ను పలుమార్లు పలు విధాలుగా వినతి ప్రతలు ఇచ్చిన పలు ప్రజా సంఘాలు విజ్ఞప్తులు చేసినా గాని ప్రభుత్వ భూములను కాపాడలేక పోవడానికి కారణం? గిరిజన ప్రాంతాలలో గిరిజన చట్టాలను ధిక్కరిస్తున్న అధికారులు గిరిజన ప్రాంతాలలో ఉండబడిన అధికారంతో ఏ విధంగా ఈ భూములను కాపాడాలో రెవెన్యూ అధికారులు చర్య తీసుకోవాలా లేని యెడల ఎల్ టి ఆర్ కేసులు వేసి ఆ భూములను రక్షించడం జరుగుతుంది. మంగపేట మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ఉండబడిన ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతున్న గాని దానిపైన కూడా పలుసార్లు అధికారులకు విన్నవించిన గాని కబ్జాలు మాత్రం ఆగడం లేదు కారణం?అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నత అధికారులు చుస్తునారు. కమలాపూర్ కు సంబంధించిన కవ్వాలకుంట చెరువు చాకిరేవు కుంట ఈ రెండు చెరువులు హైవే పక్కనే ఉండటంతో కొంతమంది వ్యక్తులు వాటిని స్వాధీన పరుచుకొని కొన్ని లక్షల రూపాయలకు ఆ భూములను అమ్ముకోవడం జరుగుతుందని మన్య సీమ పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు తాటి నాగరాజు అన్నారు. మండలాధికారులు గాని జిల్లా అధికారులు కానీ పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా గాని కమలాపూర్ లో ఉన్నా చాకిరేవు కుంట పూర్తి విస్తీర్ణం ఎంత ఉన్నదో ఎన్ని ఎకరాల భూమి ఉన్నదో అ భూమిని గుర్తించి రెవెన్యూ అధికారులు దాని చుట్టూ బౌండరీ చేయాలని మాన్య సీమ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు తాటి నాగరాజు ప్రభుత్వ జిల్లా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాన్య సీమ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు తులం సుధాకర్ ఆక తిరుమల్ రావు గొప్ప చంద్రకాంత్ పెద్దల రాంబాబు పాల్గొన్నారు

# కందుగుల స్వాతి చందు దంపతుల ఇందిరమ్మ నూతన గృహాన్ని ఓపెన్ చేసిన రామగుండం ఎమ్మెల్యే



**డిడి9వార్త / రామగుండం మే 27:**
పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం మర్రిపల్లి గ్రామం లోని కందుగుల స్వాతిచందు దంపతుల నూతన ఇందిరమ్మ నూతన గృహాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ మాట్లాడుతూ గూడు లేని వారికి సొంత గూడు ఇవ్వాలి కట్టాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అంతర్గాం మండలంలోని సుమారు 40నుండి 50 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగింది . దీనిలో భాగంగానేమండలంలోనేమొట్టమొదటిసారిగా పూర్తిచేసిన ఇందిరమ్మ నూతన గృహం మర్రిపల్లి గ్రామానికి చెందిన కందుకూల స్వాతిచందు దంపతుల నూతన గృహం త్వరగా పూర్తి చేసుకొని నూతన గృహ ప్రవేశం ప్రారంభించడం జరిగింది. అనంతరం మండలంలోని గ్రామ ప్రజలకు రెండవ విడతలో ఇల్లు లేని వారికి ఇల్లు భూమి ఉన్నవారికి ఇల్లు అలాగే పించన్ రాని వారికి పించన్ కూడా తప్పకుండా ఇస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నూతన గృహ దంపతులు కందుగుల స్వాతి చందు, గ్రామ సర్పంచ్విమల గద్దలరాజయ్య, ఉప సర్పంచ్ చిలుక సాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలోట్రాక్టర్ డ్రైవర్ మృతి..

- **వడదెబ్బగా భావిస్తున్న కుటుంబ సభ్యులు..**



**మే26 డిడి9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండలంలోని సురవీడు కాలనీ గ్రామానికి చెందిన తాటి నరేష్ (34), తండ్రి: చిన్ని, వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.

వివరాలలోకి వెళితే.. తాటి నరేష్ తేది 25052026 న ఉదయం గ్రామం నుండి ఇసుక తోలకానికి వెళ్లి సాయంత్రం వరకు పని చేసి రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రపోయాడు.

ఈరోజు ఉదయం సుమారు 6 గంటల సమయంలో అతని భార్య తాటి భవాని నిద్రలేచి చూడగా నరేష్ మంచంపై అపస్మారక స్థితిలో ఉండడం గమనించింది. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, గ్రామంలోని ఆశా వర్కర్‌ను పిలిపించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు నిన్నటి రోజు తీవ్ర ఎండలో ఇసుక పని చేయడం వల్ల వడదెబ్బకు గురై, రాత్రి నిద్రలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుని తండ్రి తాటి చిన్ని ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీసీ నేతల ఆగ్రహం

- **జీవో నెం.7 రద్దు చేసి పాత విధానంలోనే ఫీజులు చెల్లించాలని డిమాండ్**



**హైదరాబాద్, మే 26 (డిడి9 వార్త):**
బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, బీసీలను బిచ్చగాళ్లలా చూడొద్దని అఖిలపక్ష బీసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేదంటే బీసీలు ఏకమై ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు.

హైదరాబాద్ కాచిగూడలోని హోటల్ అభినందనలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై తీసుకొచ్చిన జీవో నెం.7ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష బీసీ సంఘాల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, బీఆర్ఎస్ శాసన మండలి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి, టీజేఎస్ నేత జస్వంత్ కుమార్ తదితరులు హాజరయ్యారు. సమావేశానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్‌యాదవ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా తాటికొండ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు రాష్ట్ర బడ్జెట్‌కు పెద్ద ఎత్తున పన్నులు చెల్లిస్తూ ఖజానా నింపుతున్నప్పటికీ, తమ పిల్లల చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయమని ప్రభుత్వాలను అడుక్కోవాల్సిన దుస్థితి రావడం బాధాకరమన్నారు. బీసీలను ఎప్పటికీ అణగదొక్కలేరని, వారి హక్కులు వారికి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు.

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకుండా తెలంగాణలోని లక్షలాది పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జీవో నెం.7ను రద్దు చేసి పాత విధానంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల స్కీమ్‌ను అమలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందా? ప్రభుత్వం దివాళా తీస్తుందా? అంటూ ప్రశ్నించారు.

ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనే 2008లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ పథకాన్ని బలహీనపరిచిందనే విమర్శలు రావొద్దని సూచించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను కలిసి పాత విధానంలోనే ఫీజుల పథకాన్ని అమలు చేయాలని కోరతానన్నారు.

బీఆర్ఎస్ నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా బీసీల పట్ల చూపే వివక్ష మాత్రం మారడం లేదన్నారు. బీసీలు పన్నులు చెల్లించడం మాత్రమే చేస్తున్నారని, కానీ వారికి రావాల్సిన నిధుల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పే ప్రభుత్వం, పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం అవసరమైన నిధులు ఎందుకు విడుదల చేయలేకపోతుందని ప్రశ్నించారు.

బీసీ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ పాత విధానంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసిన తర్వాతే అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా కౌన్సిలింగ్ చేపడితే వేలాది మంది విద్యార్థులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు, వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలుగుదేశం మినీ మహానాడు ని విజయవంతం చేయాలనీ పిలుపు

**డిడి9వార్త / రామగుండం మే 27:**
ఈరోజు రామగుండం నియోజకవర్గ సింగరేణి కాలేరీస్ లేబర్ యూనియన్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమాలు ప్రారంభం చేయడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొని డాక్టర్ నందమూరి తారకరామారావు 130వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వారికి నివాళులు అర్పించి ఈ కార్యక్రమాలని 27 28వ తారీకు జరుపుటకు ముఖ్య నాయకుల సమక్షంలో అభిప్రాయలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజవంతం చేయాలనీ కోరుకుంటున్నాము. ఇట్లు కె నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర మాజీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింగరేణి కాలేరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్,ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టి ఎన్ టి యూ సి,అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కొండి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, బేక్కం వీరేందర్ టి ఎన్ ఎస్ ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి,నా రెడ్డి స్వరాజ్యం తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి,కూసి నర్మదా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకురాలు, బరిగల కళావతి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి,మాటేటి లక్ష్మి టి ఎన్ టి యూ సి, రాష్ట్ర అధ్యక్షురాలు, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, కామెరా రాజబాబు ఎస్సీ సెల్ మాజీ రామగుండం మండల అధ్యక్షుడు సుందిళ్ల స్వామి ఎస్సీ సెల్ కార్యదర్శి,రామగిరి రాజేశ్వరి ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి ఇందారపు రాజబాబు తెలుగుదేశం పార్టీ నాయకుడు.మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రూ.1 కోటి 55 లక్షలతో ఎల్లారెడ్డి పల్లెలో అభివృద్ధి పనులు

- **మంత్రి సీతక్క సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా**
- **గ్రామ సర్పంచి భాష బోయిన పోషాలు యాదవ్**



**డీ డీ 9 వార్త, ములుగు, మే 26 :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ భాష బోయిన పోషకాలు యాదవ్ రూపాయలు 1 కోటి 55 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సహకారంతో నిధులు తీసుకువచ్చి పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ భవనానికి రూపాయలు 20 లక్షలు, సైడ్ డ్రైన్ పనులు రూపాయిలు 20 లక్షలతో పనులు చేపట్టారు. వివో భవనానికి రూపాయలు 10 లక్షలు మంజూరు కాగా శంకుస్థాపన పనులు చేశారు. అలాగే రూపాయలు 1 కోటి 5 లక్షలతో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు, ఆయకట్టు రోడ్డు పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క సహకారంతో రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన వివరించారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలి : తహసీల్దార్ అండాలు

**జనగామ మే 26(డిడి 9 వార్త) బ్యూరో**

99 రోజుల ప్రజా పాలన మహిళ సంక్షేమ వారోత్సవాల భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బాల్య వివాహ రహిత తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ అండాలు తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ఈ నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, మండల పరిషత్ సూపరింటెండెంట్ సీతారాం నాయుడు, ICDS సూపర్వైజర్ వాణి, మిషన్ శక్తి విభాగం హేమలత, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, ANM సంపూర్ణ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను చల్లబర్చుతున్న విద్యుత్తు సిబ్బంది

**భద్రాచలం, మే 26 డిడి9 వార్త**



భద్రాచలంలోని 48 డిగ్రీల ఉష్ణోగ్రతతో వేడెక్కుతుండటంతో విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్తు శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎర్త్ పైపులకు మధ్యాహ్నం సమయంలో నీళ్లు పడుతున్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల పర్యవేక్షించేందుకు జోన్ వైజ్‌గా అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమాలను లైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీను, లైన్‌మెన్ త్రినాధరెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ జగదీష్ పర్యవేక్షిస్తున్నారు.



# వేం నరేందర్ రెడ్డితో భద్రాచలం కాంగ్రెస్ నాయకుల భేటీ

**భద్రాచలం, మే 26 డిడి9 వార్త**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డిని భద్రాచలంకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసారు. భద్రాచలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డితో పాటు మరికొందరు ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించిన పలు రాజకీయ, స్థానిక అభివృద్ధి అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

# పెద్దంపేట రచ్చగుట్టను కాపాడుకుందాం

- రచ్చగుట్ట తవ్వకాల కోసం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలి.
- నిలిపివేయాల్సిన బాధ్యత అధికార ప్రభుత్వానిది, గ్రామ పాలకవర్గానిదే.




**డిడి9వార్త / పెద్దపల్లి మే 27:**

ఈ రోజు అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో సిపిఐ ఏం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఏం ఎల్,మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు ఆడేపు శంకర్, గొల్లపెల్లి చంద్రయ్య మాట్లాడుతూ పెద్దంపేట గ్రామ ప్రజల పకృతి సంపదగా ఉన్న రచ్చగుట్టను అక్రమార్కులు తవ్వుతూ మట్టిని తరలించుకుపోతున్నారు. రైల్వే పనుల కోసం, రోడ్డుపనుల కోసం గ్రామ చారిత్రిక నేపథ్యం కలిగిన రచ్చ గుట్ట కనుమరుగు చేసేందుకు ప్రభుత్వము, కొంతమంది రాజకీయనేతలు ప్రయత్నిస్తున్నారు. రచ్చ గుట్టను కాపాడుకోవడానికి ఎంతకైనా ముందుంటామని ప్రకటించిన అధికార పార్టీ ప్రకటనను, గ్రామ పాలకవర్గం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం. మాటలకే పరిమితం కాకుండా రచ్చగుట్టలో మట్టి తవ్వకాలు నిలిపివేసే విధంగా చిత్తశుద్ధితో కూడిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఏం ఎల్,మాస్ లైన్ ప్రజా పంథా విజ్ఞప్తి చేస్తున్నది. ఇప్పటికీ రచ్చ గుట్టలో మట్టి తవ్వకాలు నిలిపివేయకపోవడం అనేక అనుమానాలకు తావు ఇస్తున్నది. చేస్తున్న ప్రకటనలకు జరుగుతున్న పరిణామాలకు పొంతన లేని పరిస్థితి ఉన్నది. గ్రామ పాలకవర్గం న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ ఏమాత్రం న్యాయస్థానం ఆదేశాలను లెక్కచేయకుండా నేటికీ మట్టి తవ్వకాలు కొనసాగించడం పట్ల అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాం. ఇప్పటికే ఈ ప్రాంతంలో కాలుష్యం పెరిగిపోయి ప్రజల జీవితాల్లో మార్పులు వస్తున్న పరిస్థితి ఉన్నది. పెద్దంపేట గ్రామానికి పకృతి సంపదగా ఉన్న రచ్చ గుట్టను పర్యాటక కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నాం. పోరాట వారసత్వం, చైతన్యం కలిగిన పెద్దంపేట గ్రామ ప్రజలంతా రచ్చగుట్టను కాపాడుకోవడానికి గ్రామ ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ ఏం ఎల్,మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, తూల్ల శంకర్ మాజీ సర్పంచ్ మార్త రాద, కోడిపుంజుల లక్ష్మి, బుర్ర బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని షిఫ్ట్ టైమింగ్స్ మార్చగలరని ఓసీపీ 2 గనీ మేనేజర్ కి ఏఐటీయూసీ వినతి

**డిడి9వార్త / పెద్దపల్లి మే 27:**

ఈ రోజు ఓసీపీ 2 లో ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన *ఓసీపీ 2 పిట్ సెక్రటరీ ఎం సురేష్ బి డబ్ల్యూ ఎస్,పిట్ సెక్రటరీ అమరగొండ పోషం ఆధ్వర్యంలో షిఫ్ట్ టైమింగ్స్ మార్చ గలరని మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఆర్ జి 3 బ్రాంచ్ సెక్రటరీ ఏం ఆర్ సి,రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు,షిఫ్ట్ సెక్రటరీలు,వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ , మైన్స్ కమిటీ , టెంపుల్ కమిటీ , క్యాంటీన్ కమిటీ, మరియు యూనియన్ డెలిగేట్స్, యూనియన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.







# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, అరటిపండ్లు పంపిణీ చేసిన తాటి

- ఎండలో కూలీలకు అండగా నిలిచిన తాటి వెంకటేశ్వర్లు...
- ఉపాధి కూలీలకు రూ.500 వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ ...



**అశ్వరావుపేట:మే26 (డిడి 9వార్త)**

ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు ఉపశమనం కలిగించేందుకు స్వయంగా వాటిని అందించారు.ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడిన తాటి వెంకటేశ్వర్లు పనుల తీరు, వేతనాలు, పని దినాలపై ఆరా తీశారు. గ్రామ సమస్యలు, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎండాకాలంలో ఉపాధి కూలీలు పడుతున్న కష్టం చూస్తుంటే బాధగా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేశాం. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు, హామీల పేరుతో ప్రజలను మోసం చేసింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో చాలా వరకు అమలు కాలేదు" అని విమర్శించారు.

ప్రస్తుతం ఇస్తున్న కూలీ సరిపోవడం లేదని, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.500 వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరు కిషోర్, మాజీ సర్పంచ్ బైటి రాజేష్ , పోతుగంటి లక్ష్మణ్ , తాటి ప్రవీణ్, ఆదిమూలం యాదగిరి, కందుకూరి సత్యనారాయణ , దేవేంద్ర తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..




# సింగరేణి సమ్మర్ క్యాంపులో అక్రమాలు బహిర్గతం

- **క్రీడాకారులకు రావలసిన డ్రెస్సులు వారికి నచ్చిన వారికి ఇచ్చిన అధికారులు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మే 27:**
రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి ఆర్జీ 3 ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో తీవ్ర అవకతవకలు పిల్లల మధ్య బేధాలు రగిలించారు అందరిని ఒకేలాగా చూడలేదు ఇష్టం వచ్చినవారికి ఒక న్యాయం ఇష్టం లేని వారికి ఒక న్యాయం జరుగుతున్నాయని జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ మండిపడ్డారు. క్రీడాకారుల శిక్షణ, పోషకాహారం కోసం సింగరేణి కంపెనీ అన్ని డివిజన్లో కలిపి సంస్థ రూ.15 లక్షలు కేటాయించినప్పటికీ ఆ నిధులు పూర్తిస్థాయిలో పిల్లల కోసం వినియోగించడం లేదని ఆరోపించారు.ప్రతి క్రీడాకారుడికి రోజూ ఇవ్వాల్సిన డ్రెస్సులు ,గుడ్లు, అరటిపండ్లు పూర్తిగా పంపిణీ చేయకుండా మధ్యలోనే మాయమవుతున్నాయని, నాసిరకం ఆహారం అందిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పిల్లల ఆరోగ్యంతో ఆటలాడుతున్న బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అందరికీ ఇవ్వాల్సిన టీషర్టులను కొందరికే పరిమితం చేయడం వెనుక ఎవరి ఆశీస్సులు ఉన్నాయో అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అధికారులకు తెలిసే ఈ దోపిడీ జరుగుతోందని, క్రీడాకారుల పేరుతో వచ్చే నిధులను కొందరు స్వాహా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ పాల్గొన్నారు.

# కమలాపురం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పగడాల వెంకట్ రెడ్డి మాతృమూర్తి అంతిమయాత్రలో పాల్గొన్న ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

- **కమలాపురంలో పలు మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**మంగపేట మే 26డీడీ 9 వార్త**
మంగపేట మండలం కమలాపురం గ్రామంలో ఈరోజు కమలాపురం బీఆర్ఎస్ పార్టీ మాజీ కోశాధికారి పగడాల వెంకట్ రెడ్డి మాతృమూర్తి పగడాల లక్ష్మమ్మ గారు మృతి చెందగా, వారి అంతిమయాత్రలో పాల్గొన్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, లక్ష్మమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అదేవిధంగా కమలాపురం బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వీరగోని బాలకృష్ణ గారి తల్లి సుగుణమ్మ గారు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సుగుణమ్మ గారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

ఇటీవల కమలాపురంలో వడదెబ్బ కారణంగా వెంకటరమణ మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు అత్యవసరమైతేనే ఇళ్ల నుండి బయటకు రావాలని, మజ్జిగ మరియు ఓఆర్ఎస్ తీసుకుంటూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీ బాబా, పప్పు వెంకట్ రెడ్డి, ఎస్కే కుర్బాన్ అలీ, చిట్టి మల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, తాడూరి రఘు, చీకుర్తి సుధాకర్, యాదండ్ల రాజయ్య, పబ్బోజు సత్యనారాయణ, గుడిసేవ నాగేశ్వరావు, యలవర్తి శ్రీనివాస రావు, గోమాస చందర్ రావు, పరికి శ్రీను, యాస నాగేందర్, పంజాల సత్యం, దోమల నర్సయ్య, ఇట్టెబోయిన సాంబయ్య, తుక్కాని ఉమేష్, భద్రయ్య, బీస్ సాంబయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# జూన్ 1న చేరుకూరు–ధర్మవరం రహదారి దిగ్బంధనం

- **రోడ్డు నిర్మాణం చేపట్టాలి – అటవీ శాఖ అడ్డంకులు తొలగించాలి**
- **సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు**




**వాజేడు మే 26 (డిడి9 వార్త):•**
ములుగు జిల్లా వాజేడు మండలంలోని చేరుకూరు నుండి ధర్మవరం వరకు రహదారి నిర్మాణం తక్షణమే చేపట్టాలని, అటవీ శాఖ అడ్డంకులు తొలగించాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న రోడ్డు దిగ్బందన కార్యక్రమం చేపడుతున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు తెలిపారు.

గుమ్మడిదొడ్డి గ్రామంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా రవాణా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. రహదారి దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వాలకు చలనం లేదన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో గోదావరి ఇసుక రవాణా వల్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా అటవీ అనుమతుల పేరుతో పనులు నిలిచిపోయాయని, భారీ చెట్లు తొలగించే పరిస్థితి లేకపోయినా అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు.జిల్లా మంత్రి, ఎంపీ, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే పేరూరు, చింతూరు, ధర్మవరం, అయ్యవారిపేట, చేరుకూరు గ్రామ పంచాయతీలు రహదారి సమస్యపై గ్రామసభ తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. గతంలో పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోవడంతోనే ఈ ఆందోళనకు పిలుపునిచ్చామని, జూన్ 1న చేరుకూరు-ధర్మవరం రహదారిని పూర్తిగా దిగ్బందించి నిరసన చేపడతామని ప్రకటించారు. ఈ పోరాటానికి పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశం బచ్చల కృష్ణబాబు అధ్యక్షతన జరగగా, నాయకులు జెజ్జరి దామోదర్, తోలేం ముత్తయ్య, గౌరారపు చంద్రశేఖర్, తల్లాడి ఉదయ, పాయం కుమారి, కుర్సం ప్రవీణ్, పూనెం కృష్ణబాబు, బలుసుపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలి : ఎంపీ కడియం కావ్య



హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (BLA) అవగాహన సదస్సులో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రూపొందించిన “బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్”ను ఆవిష్కరించి BLAలకు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె ఎన్నికల్లో విజయానికి ఓటర్ల జాబితానే తొలి అడుగని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి BLA ఒక సైనికుడిలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, అనుమానాస్పద ఓట్లపై ప్రత్యేక నిఘా అవసరమన్నారు.

BLAలు, BLOలతో కలిసి వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని సూచించిన ఆమె, కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.




# ప్రభుత్వ భూములపై ఫేక్ జి.ఓల మాయాజాలం

- **గండిపేట సర్వే నంబర్ 18 భూములపై నకిలీ పత్రాల ప్రచారం**
- **పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు లో వేగం పెంచిన పోలీసులు**

**రాజేంద్రనగర్:మే 26 డిడి 9 వార్త**
గండిపేట మండల పరిధిలోని ప్రభుత్వ భూములపై నకిలీ జి.ఓలు సృష్టించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం. గండిపేట గ్రామం సర్వే నంబర్ 18 లోని ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తుల పేర్లపై క్రమబద్ధీకరించినట్లు చూపిస్తూ నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రచారంలోకి తెచ్చారు.ఇందులో జీవో.ఎంఎస్.నం.558 ద్వారా కాముని నాగేశ్వరరావు పేరిట ఎసి.120 గుంటలు, జీవో.ఎంఎస్.నం.553 ద్వారా నిమ్మల రామస్వామి గౌడ్ పేరిట ఎసి.202 గుంటలు, జీవో.ఎంఎస్.నం.555 ద్వారా నిమ్మల రాజేష్ గౌడ్ పేరిట ఏసి.202 గుంటలు,జీవో.ఎంఎస్.నం.554 ద్వారా నిమ్మల వేణుగోపాల్ గౌడ్ పేరిట ఏసీ.202 గుంటలు, అలాగే జీవో.ఎంఎస్.నం.552 ద్వారా గరేళ మంగ పేరిట ఏసీ.202 గుంటల భూమిని క్రమబద్ధీకరించినట్లు చూపినట్లు గుర్తించారు. అయితే 195455 ఖస్రా పహాణి,రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 18లోని మొత్తం ఏసీ.10425 గుంటల భూమి “సర్కారీ కంచా / పోరంబోకు కంచా”గా ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.ఇక నకిలీ జీవో లలో ప్రస్తావించిన తహసీల్దార్ పత్రం నం.110/ MOI/2025 జిల్లా కలెక్టర్ పత్రం నం.96/ఆర్ఆర్/ సీసీ/2025 వంటి రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో లేవని విచారణలో తేలింది. ప్రభుత్వ భూములపై తప్పుడు పత్రాలు సృష్టించి ప్రజల్లో గందరగోళం కలిగించడం,భూ వివాదాలకు దారితీయడం,అక్రమ ఆక్రమణలకు ప్రయత్నించడం వంటి అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పత్రాలను నకిలీగా తయారు చేయడం,వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని నార్సింగి పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, అనుమానాస్పద సమాచారం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.





# ముద్దులమడ రచ్చబండలో ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ...

- చెట్ల సంరక్షణ, రైతుల భవిష్యత్, గిరిజనుల భూముల సమస్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కీలక ప్రకటనలు...

**అశ్వరావుపేట:మే 26 (డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ముద్దులమడ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం ప్రజల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కార వేదికగా మారింది. గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కార మార్గాలు చూపించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దురదపాడు సహా పరిసర గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు, గిరిజనులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా మాట్లాడి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు.

గ్రామ అభివృద్ధి, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, భూముల సమస్యలు, విద్యుత్, తాగునీరు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యలు వినడమే కాకుండా అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**చెట్ల ప్రాధాన్యతపై అవగాహన**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్ల పాత్ర ఎంతో గొప్పదని వివరించారు. ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. చెట్లు మన ఆరోగ్యానికి, వర్షాలకు, భవిష్యత్ తరాలకు జీవనాధారమని తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం పెరిగితేనే కాలుష్యం తగ్గి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ప్రకృతిని కాపాడితేనే మన భవిష్యత్ సురక్షితం అవుతుంది. ప్రతి గ్రామంలో చెట్ల పెంపకం ఒక ఉద్యమంలా జరగాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**విద్యార్థులకు ప్రోత్సాహం**

పిల్లల చదువులపై ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే, గ్రామీణ ప్రాంత పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని అన్నారు.\ పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో డ్రాప్‌ఔట్స్ తగ్గించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.

**రైతులకు కీలక సూచనలు**

వ్యవసాయ రంగంపై మాట్లాడిన ఎమ్మెల్యే రైతులకు పలు సూచనలు చేశారు. ఈసారి పంటల సాగులో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ముఖ్యంగా జామాయిల్, పత్తి పంటల సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మార్కెట్ పరిస్థితులు, పెట్టుబడి భారాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పంటలు సాగు చేయవద్దని సూచించారు. దానికి బదులుగా వెదురు మరియు ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే రైతులకు దీర్ఘకాలిక లాభాలు ఉంటాయని తెలిపారు. ఖాళీగా భూమిని ఉంచకుండా వర్షాకాలం వచ్చే వరకు మధ్యంతర పంటలు వేసుకోవాలని చెప్పారు. భూమి సారాన్ని కాపాడే విధంగా వ్యవసాయం చేయాలని, రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు.

**రైతు నష్టపోకూడదు... రైతు కుటుంబం బాగుండాలి...**

అందుకే అధికారులు సూచించిన పంటలనే సాగు చేయాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**గిరిజనులకు భూ పట్టాల హామీ**

దురదపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 76లో ఉన్న సుమారు 17 ఎకరాల ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూముల అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై గిరిజన కుటుంబాలకు హక్కులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రకటించారు.

జాయింట్ సర్వే నిర్వహించి అర్హులైన గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రకటనతో అక్కడి గిరిజన కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. భూమి సమస్యల పరిష్కారం కోసం అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్లపై ప్రకటన**

గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల అంశంపై కూడా అధికారుల నుంచి స్పష్టత వచ్చింది. రెండో విడతలో గ్రామానికి 15 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఐటిడిఏ అధికారులు వెల్లడించారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లు అందేలా పారదర్శకంగా ఎంపికలు చేపడతామని తెలిపారు. ఈ ప్రకటనతో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల్లో ఆశలు చిగురించాయి. ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**రైతులకు విద్యుత్ సబ్సిడీ**

వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరాపై కూడా సమావేశంలో కీలక ప్రకటనలు వెలువడ్డాయి. ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న మోటార్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని అధికారులు తెలిపారు. అంతకంటే ఎక్కువ దూరం ఉన్న ప్రాంతాల్లో 70 శాతం సబ్సిడీతో విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ నిర్ణయం రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం పలు రకాల సహాయ కార్యక్రమాలు చేపడుతోందని అధికారులు వివరించారు.

**గ్రామానికి మొబైల్ వైద్య సేవలు**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జూన్ 30 వరకు హెల్త్ మొబైల్ కంటైనర్‌ను గ్రామానికి పంపేలా చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పిఓ హామీ ఇచ్చారు. ఈ మొబైల్ వైద్య వాహనం నెలకు రెండు సార్లు గ్రామానికి వచ్చి ప్రజలకు వైద్య పరీక్షలు, మందులు అందిస్తుందని తెలిపారు. దూర ప్రాంత గ్రామాల్లో నివసించే ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ఆరోగ్య సేవలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. మళ్లీ రచ్చబండ నిర్వహణ గ్రామ సమస్యల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయడానికి మరో నెల రోజుల్లో దురదపాడు గ్రామంలో ప్రత్యేకంగా మరోసారి రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు గ్రామాలకే రావాలి... సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కావాలి" అని ఎమ్మెల్యే అన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ బి రాహుల్, ఎంపీడీవో, ఎంపీవో, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల వ్యవసాయ అధికారి, పంచాయతీరాజ్ అధికారులు, ట్రాన్స్కో అధికారులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షా కాలం ముందే డ్రైనేజీ కాలువను శుభ్రం చేయాలి

**గోవిందరావుపేట, మే 26 (డిడి 9 వార్త)**

పస్రా గ్రామంలోనిప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు ప్రభుత్వ ఆరోగ్య సబ్ సెంటర్ మధ్యలో ఉన్న డ్రైనేజీ కాలువను వర్షాకాలం ముందే శుభ్రం చేయాలని 6,7 వార్డుల ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఊరకుంట వరకు వెళ్లే సుమారు 10 ఫీట్ల డ్రైనేజీ కాలువ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, మట్టితో పూర్తిగా పూడిపోవడంతో వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

వర్షాకాలం ప్రారంభమైతే గ్రామంలోని 4, 5, 6, 7 వార్డుల వర్షపు నీరు ఈ కాలువ ద్వారానే ఊరకుంటలో కలవాల్సి ఉండగా, కాలువ శుభ్రపరచకపోవడంతో నీరు నిలిచిపోతూ ప్రాథమిక పాఠశాల, హెల్త్ సెంటర్ పరిసరాల్లోకి వరద నీరు చేరుతోందన్నారు. దీంతో స్కూల్ పిల్లలు, హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ప్రతి ఏడాది రోడ్లు జలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువను శుభ్రపరచడంతో పాటు పది ఫీట్ల మట్టి కాలువను సీసీ కాలువగా నిర్మించి వర్షపు నీటిని ఊరకుంటలోకి మళ్లించే చర్యలు చేపట్టాలని 6, 7 వార్డుల ప్రజలు డిమాండ్ చేశారు.



## బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.

- ప్రజల సహకారంతోనే సామరస్య వాతావరణం సాధ్యం : సీఐ దయాకర్

**గోవిందరావుపేట, మే 26( డి డి 9 వార్త)**

బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పస్రా సీఐ దయాకర్ తెలిపారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఆదేశాలు, డీఎస్పీ రవీందర్ సూచనల మేరకు సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ దయాకర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను కులమతాలకు అతీతంగా పరస్పర గౌరవ భావాలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. సమాజంలో సామరస్య వాతావరణం నెలకొల్పడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రజలందరూ సోదరభావంతో పండుగను నిర్వహిస్తే ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని అన్నారు.

ఈ సమావేశంలో నార్లాపూర్ ఎస్సై కమలాకర్, తాడ్వాయి ఎస్సై జగదీశ్, ఎస్సైలు అంజనేయులు, ఎర్రయ్య, పోలీస్ సిబ్బంది, కాటాపురం, గోవిందరావుపేట, బుసాపూర్ , నార్లాపురం, తాడ్వాయి ప్రాంతాల ముస్లిం మత పెద్దలు, బీజేపీ, ఏబీవీపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# వేగం కన్నా ప్రాణం మిన్న

- అతివేగం ప్రాణాంతకం - సురక్షిత ప్రయాణంతోనే గమ్యం చేరాలని సూచనలు
- ఓఆర్ఆర్ పై ట్రాఫిక్ భద్రత అవగాహన కార్యక్రమంలో
- ట్రాఫిక్ పోలీస్ అధికారులు



**రాజేంద్రనగర్ మే 26 డిడి 9 వార్త**

ఔటర్ రింగ్ రోడ్ పై ప్రయాణించే వాహనదారుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ భద్రతకు సంబంధించిన సూచనలతో కూడిన కరపత్రాలను అధికారులు పంపిణీ చేశారు."వేగం కన్నా ప్రాణం మిన్న"అనే సందేశంతో వాహనదారులను అప్రమత్తం చేసిన అధికారులు. ఈ మేరకు ట్రాఫిక్ ఎసిపి కె.రామకృష్ణ,రాజేంద్రనగర్ ట్రాఫిక్ జోన్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాజు,లు మాట్లాడుతూ... అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.వేగంగా ప్రయాణించి గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆలోచన కంటే,సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే ముఖ్యమని సూచించారు.ఓఆర్ఆర్ పై వాహనాలను పార్కింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని అధికారులు తెలిపారు. ఇటువంటి చర్యలు తీవ్రమైన రోడ్డు ప్రమాదాలకు కారణమవడంతో పాటు, వేగంగా ప్రయాణించే వాహనాలకు ఆటంకం కలిగిస్తాయని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశముందని హెచ్చరించారు.అలాగే వాహనదారులు తప్పనిసరిగా లేన్ క్రమశిక్షణ పాటించాలని, అపసవ్య దిశలో వాహనాలు నడపరాదని సూచించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసిపి కె. రామకృష్ణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ జోన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాజు,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఐ.ఆర్.బి అధికారులు ఔటర్ రింగ్ రోడ్ అధికారులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

- రాజేంద్రనగర్ ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు కీలక తీర్పు
- రూ.50 వేల జరిమానా విధింపు
- బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశం



**రాజేంద్రనగర్ మే 26 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది.2019 లో నమోదైన క్రైం నంబర్ 918/2019,ఎస్సీ నంబర్ 388/2020 కేసులో ఐపీసీ సెక్షన్ 376(ఏబీ)తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 6 రీడ్ విత్ 5(ఎం) కింద విచారణ జరిగింది.ఈ కేసును విచారించిన అత్యాచారాలు, పోక్సో కేసుల విచారణ పరిష్కార ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిందితుడిని దోషిగా తేల్చింది.కోర్టు తీర్పు ప్రకారం ఉప్పర్ పల్లి ఎర్రబోడ నివాసి అయిన చిలుకూరు సందీప్ కుమార్ అలియాస్ శ్యామ్(20), కు తండ్రి రాములు,20 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అదనంగా రూ.50 వేల జరిమానా విధించగా, బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.ఈ కేసు **రాజేంద్రనగర్ డివిజన్ అప్పటి** ఎసిపి కే.అశోక్ చక్రవర్తి పర్యవేక్షణలో చేపట్టారు. ప్రస్తుతం ఆయన పదవి విరమణ పొందారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. ముత్తు యాదవ్ ఆధ్వర్యంలో కేసు విచారణకు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వెంకటేశ్వర్ రెడ్డి సమర్థవంతంగా వాదనలు వినిపించారు.సీడీవో వి. కృష్ణయ్య,కానిస్టేబుల్ వై. నరసింహులు,బ్రీఫింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి వాసి తదితరులు ప్రాసిక్యూషన్‌కు సహకరించారు.పోక్సో కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు విధించడం ద్వారా బాలికలపై జరిగే లైంగిక నేరాలకు అడ్డుకట్ట పడుతుందని పోలీసులు పేర్కొన్నారు.






# కోకాపేట కొత్త చెరువులో హైడ్రా భారీ కూల్చివేతలు

- 22 ఎకరాల చెరువు భూమికి విముక్తి
- చెరువులో నిర్మించిన అక్రమ ఫెన్సింగ్‌లు,కట్టడాల తొలగింపు
- రూ.2200 కోట్ల విలువైన భూమికి హైడ్రా రక్షణ

**రాజేంద్రనగర్ మే 26 డిడి 9 వార్త**

రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలోని కొత్త చెరువులో జరిగిన భారీ ఆక్రమణలను హైడ్రా అధికారులు మంగళవారం తొలగించారు.చెరువు పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ చర్యల్లో దాదాపు 22 ఎకరాల భూమిని కబ్జాదారుల నుంచి విముక్తి కల్పించినట్లు అధికారులు తెలిపారు.

కోకాపేటలో ఐటీ సెజ్‌లకు సమీపంగా ఉన్న కొత్త చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం పరిధి 72 ఎకరాలుగా ఉండగా,అభివృద్ధి పేరుతో కొంతమంది రియల్టర్లు చెరువు మధ్యలో కట్ట నిర్మించి ఎగువ ప్రాంత భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు హైడ్రా గుర్తించింది.చెరువులో అక్రమంగా ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయడం,రేకుల ప్రహరీలు నిర్మించడం ద్వారా భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరిగినట్లు వెల్లడైంది.

అదేవిధంగా గోల్డ్ ఫిష్ విల్లాల పేరుతో చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు.చెరువు భూమిలో మట్టి నింపి బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులతో పాటు పిల్లల ఆట స్థలాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తేలింది. మొత్తం 1.09 ఎకరాల మేర చెరువు భూమిని ఆక్రమించి నిర్మించిన ఈ అక్రమ నిర్మాణాలను హైడ్రా బృందాలు కూల్చివేశాయి. అలాగే చెరువు ఎగువ భాగంలో ఉన్న 20 ఎకరాలకు పైగా ఆక్రమిత భూమిని కూడా అధికారులు స్వాధీనం చేసుకుని హద్దులు నిర్ణయించారు.భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.ఈ చర్యల ద్వారా దాదాపు రూ.2200 కోట్ల విలువైన భూమిని కాపాడినట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. చెరువులు,ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఉపేక్షించబోమని,ఇలాంటి చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.





# తాగునీటి సమస్యలపై వాటర్ బోర్డు అధికారులతో నాయకుల సమావేశం

- **బక్రీద్ పండుగకు ముందే సమస్యలు పరిష్కరించాలని వినతి**
- **పాత పైపుల స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

**రాజేంద్రనగర్ మే 26 డిడి 9 వార్త**

జాగిర్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి స్థానిక నాయకులు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. జలమండలి శివరేజస్ డీజీఎం జోహర్ అలీతో జరిగిన సమావేశంలో తాగునీటి సరఫరాకు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశంలో మాజీ మేయర్ బి. మహేందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ ప్రతినిధి పాపయ్య యాదవ్, ఎన్.ఆర్.సి.డబ్ల్యూ.ఏ అధ్యక్షుడు మస్తాన్ అలీ సాబ్,రహ్మాన్ షరీఫ్ సాబ్, నవాజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ రోజులలో మాత్రమే తాగునీటి సరఫరా జరుగుతోందని,పలు కాలనీల్లో లో ప్రేజర్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ముఖ్యంగా పాత నీటి పైపుల కారణంగా సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, వాటి స్థానంలో వెంటనే కొత్త పైపులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా అదనపు నీటి సరఫరా అందించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. పండుగ సమయంలో నీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సమస్యలను అత్యంత త్వరలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని జలమండలి డీజీఎం జోహర్ అలీ హామీ ఇచ్చినట్లు సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# ప్రమాద బీమా కింద రూ.10 లక్షల క్లెయిమ్ విడుదల

**రాజేంద్రనగర్ మే 26 డిడి 9 వార్త**

తపాలా శాఖ,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్,స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా ప్రమాద బీమా పాలసీ కింద రూ.10 లక్షల క్లెయిమ్‌ను బాధిత కుటుంబానికి అందజేశాయి. కాటేదాన్ ప్రాంతానికి చెందిన బోయిని మొగులన్న రూ.559 ప్రీమియంతో ప్రమాద బీమా పథకంలో చేరారు. అనంతరం వనపర్తి జిల్లా కాతేపల్లి గ్రామంలో జరిగిన ప్రమాదంలో ఆయన మరణించారు. క్లెయిమ్ ప్రక్రియను తపాలా శాఖ, ఐపీపీబీ,స్టార్ హెల్త్ అధికారులు సమన్వయంతో వేగంగా పూర్తి చేసి,రూ.10 లక్షల మొత్తాన్ని నామినీ అయిన భార్య బోయిని పద్మకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తపాలా శాఖ,ఐపీపీబీ,స్టార్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

తక్కువ ప్రీమియంతో భారీ ఆర్థిక రక్షణ కల్పించే ఈ బీమా పథకాలు ప్రజలకు భరోసాగా నిలుస్తున్నాయని అధికారులు తెలిపారు.







# అశ్వారావుపేటలో హోరెత్తుతున్న గ్రామ దీపికల పోరాటం

- **6వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె**
- **గౌరవ వేతనం వద్దు.. రూ.26 వేల కనీస వేతనం కావాలని డిమాండ్**
- **దీక్షా శిబిరానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సంఘీభావం**
- **మహిళా దీక్షాపరులకు భోజనం, కొబ్బరి నీళ్లు అందించిన కాసాని దంపతులు**

**అశ్వారావుపేట:మే 26:(డిడి 9వార్త)**

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్‌లోని పాత ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తెలంగాణ IKP, VOAల జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామ దీపికలు (VOAs) చేపట్టిన దీక్షకు అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై పూర్తి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా గ్రామ దీపికల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన మాట్లాడుతూ..మహిళలు ఎండలో రోడ్డుపై కూర్చుని న్యాయం కోసం పోరాడుతుంటే పాలకులు, అధికారులు ఏసీ గదుల్లో ఉండటం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు వీఓఏలకు రూ.20 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గ్రామ దీపికల సమస్యలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

**గ్రామ దీపికల ఆవేద-ప్రధాన డిమాండ్లు**

దీక్షా శిబిరంలో గ్రామ దీపికలు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తాము కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరల నేపథ్యంలో ప్రస్తుతం అందుతున్న గౌరవ వేతనంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె విరమించబోమని స్పష్టం చేశారు.

గ్రామ దీపికలు తమ ప్రధాన డిమాండ్లుగా వీఓఏలకు నెలకు రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలని, తమను SERP ఉద్యోగులుగా గుర్తించి పూర్తి స్థాయి హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలని కోరారు. సీనియారిటీ, అర్హత ఆధారంగా సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, ప్రతి వీఓఏకు రూ.20 లక్షల బీమా సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయి ఆన్‌లైన్ పనుల కోసం ట్యాబ్‌లు, ఇంటర్నెట్ సౌకర్యం ప్రభుత్వమే ఉచితంగా కల్పించాలని, వీఓఏలకు వ్యతిరేకంగా ఉన్న 58 జీఓను సవరించాలని కోరారు.

“గౌరవ వేతనం వద్దు - కనీస వేతనం కావాలి”, “ఉద్యోగ భద్రత మా హక్కు - జాబ్ చార్ట్ ఇవ్వాలి” అంటూ గ్రామ దీపికలు చేసిన నినాదాలు అశ్వారావుపేటలో మార్మోగాయి.

**కాసాని దంపతుల మానవత్వం – దీక్షాపరులకు అండ**

దీక్షా శిబిరంలో పాల్గొంటున్న మహిళా ఉద్యోగుల పట్ల బీఆర్ఎస్ నాయకులు కాసాని నాగ శేషా పద్మ - కాసాని చంద్రమోహన్ దంపతులు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. దీక్షలో పాల్గొన్న మహిళలకు భోజన వసతి ఏర్పాటు చేయడంతో పాటు, మండుటెండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొబ్బరి నీళ్లు పంపిణీ చేశారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వయంగా పర్యవేక్షించడంతో వారి సేవలను పలువురు అభినందించారు.

ఈ సంఘీభావ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యవరపు సంపూర్ణ,కౌన్సిలర్ భూక్య ఉదయ జ్యోతి, డాక్టర్ భూక్య ప్రసాద్ దంపతులు, యూఎస్ ప్రకాశారావు, జూపల్లి రమణారావు, సంక ప్రసాద్‌రావు, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జుజ్జురపు శ్రీరామమూర్తి, మాజీ సర్పంచ్‌లు జ్యోస్నాభాయ్, నారం రాజశేఖర్, అరిపల్లి గోవింద్, మొటూరి మోహన్, జీవన్ రావు, తగరం జగనద్ధాం, వేలేటి పార్వతి, అమిర్, రఫీ, చిప్పలపల్లి శ్రీను, చందా కుమార్ స్వామి, జక్కుల రాంబాబు, గంగాధర్, ఇస్లావత్ లక్ష్మి, ఐకేపీ, వీఓఏ జేఏసీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ దీపికలు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాలపై శంషాబాద్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- **గ్రామాల్లో షాపులు,పాన్ షాపులు,టీ స్టాల్స్‌లో తనిఖీలు**
- **అవగాహన కార్యక్రమం**
- **ప్రజలకు గంజాయి,డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన**

**రాజేంద్రనగర్ మే 26 డిడి 9 వార్త**

శంషాబాద్ పోలీస్ అధికారులు నార్కోటిక్ డ్రగ్స్ టీమ్‌తో కలిసి పెద్ద షాపూర్, ముచ్చింతల్,పాలమాకుల, పరిసర గ్రామాల్లోని కిరాణా షాపులు,పాన్ షాపులు,టీ స్టాల్స్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సహకారం కూడా తీసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రజలకు గంజాయి,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా,విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.నరేందర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ డి.బాలరాజ్, శంషాబాద్ పోలీస్ సిబ్బంది నార్కోటిక్ డ్రగ్స్ టీమ్ పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలి

- **నార్సింగి సర్కిల్–45లో పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణపై“ది సిటిజన్స్ కౌన్సిల్” విజ్ఞప్తి**
- **శానిటరీ బ్యాగులు, అదనపు సిబ్బంది,ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయాలని కోరిన కౌన్సిల్ సభ్యులు**

**రాజేంద్రనగర్ మే 26 డిడి 9 వార్త**

బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరుతూ నార్సింగి సర్కిల్-45 అధికారులకు “ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. పండుగ సమయంలో పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు శానిటరీ బ్యాగుల పంపిణీ,అదనపు పారిశుధ్య సిబ్బంది నియామకం,ప్రత్యేక వ్యర్థాల సేకరణ వాహనాల ఏర్పాటు, మాంసపు వ్యర్థాలను సకాలంలో తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

